

# విరిసిన మల్లెలు

— ఆదిపూడి

అలసటగా కుర్చీలో కూర్చున్నాడు రాజశేఖరం. "హోప్ యూ బ్రింగ్ యువర్ మిస్సెస్ సూన్" అంటున్న ఆఫీసు మేనేజరుగారి మాటలే అతని మనోవీథిలో మెరుస్తున్నాయి. అతడికి భార్య రాధిక గుర్తొచ్చింది. "పాపం రాధిక నన్ను కట్టుకొని ఏం సుఖపడింది ఖర్మకాకపోతే. తనొక్కతే. ఎంతగా కుమిలి పోతూంటుందో..."

'టక్...టక్...టక్'.

తలుపు చప్పుడుతో ఆలోచనల కంతరాయం కలిగింది. లేచి వెళ్ళి తలుపు తీశాడు. గుమ్మానికవతల శ్రీరాం, తన ప్రాణ స్నేహితుడు.

"అదేమిట్రా అలా తెల్లమొహమేసుకు చూస్తావ్, రెండు గంటలకి పిక్నిక్ నుంచొచ్చాం. అలాంటప్పుడే నే వస్తానని అనుకోలేదుకదూ అయినా రావాలొచ్చింది. పద, లోపలికెళ్ళి కూర్చుందాం. లేదా?"

గతుక్కుమన్న తన్ను తాను సర్దుకుని లోనికి దారి తీశాడు రాజశేఖరం. "ఒరేయ్ శేఖరం. నిన్ను పూర్తిగా అర్థం చేసుకున్న వాణ్ణి, నీ సుఖం కోరే వాణ్ణి. కనుక నీకొన్ని విషయాలు చెప్పాలని వచ్చాను. నేనేదో బోధిస్తున్నాననుకోక నేను చెప్పేది కాస్త విను.

నిన్న, యీ రోజు తోటి ఆఫీసర్లంతా తమ భార్యలతో వచ్చి పిక్నిక్‌లో హాయిగా పిల్లల్ని వెంటేసుకు జల్సాగా తిరుగుతూ ఉంటే నువ్వు మాత్రం ఎవ్వరితో కలవక చిన్నబోయి...

ముఖంతో, మాతో ఎక్కువగా తిరిగితే మేం ఏం నొచ్చుకుంటామో అని భయపడుతూ పంచ రించావ్ కదూ! నీ కెందుకురా యీ బాధ? సుగుణవతియైన భార్యనుంచుకొని ఎందుకిలా బాధపడతావ్! నీ యింటినీ, నీ హోటల్ భోజనాన్నీ చూస్తూ చూస్తూ నీవేమోకానీ, నేనూ మనోవేదన పోతున్నాను.

నిజంగా చెప్పరా రాధిక ఏం తప్పుచేసింది? అవిడ్నెందుకలా దూరంగా ఉంచుతున్నావ్? ఆవిడ సౌందర్యవతికాదని నీ అభిప్రాయమా! మరీ అందంగా లేకపోయినా అనాకారిమాత్రం కాదు కదూ! నువ్వేదో ఊహించుకొని నీవు కష్ట పడటమేకాక, ఆవిణ్ణింత చిత్రవధకి గురి చేస్తున్నావో?

మనమనుకున్నవన్నీ ఎప్పుడూ నెరవేరుతూ ఉండవ్రా! అలా జరుగుతే, పూర్తిగా జీవితం ఏ ఒడుదుడుకులూ లేకుండా సాఫీగా సాగిపోతూంటే, జీవితంలో 'మధురిమ' అనేది ఉండదు. ఇలాంటి వేవో వస్తూ పోతూనే ఉంటాయి ప్రతివిషయాన్నీ మనం యింత సీరియస్‌గా తీసుకోకూడదు. కాస్త ఆలోచించు. అక్కడ రాధిక ఎలా బాధపడు తుంటుందో!

ఏదో నీ జీవితం గురించి క్షుణ్ణంగా తెల్సుకున్న వాణ్ణి, నీ ఆప్తమిత్రుణ్ణి, నీ జీవితం యిలా నిస్సారవంతంగా సాగిపోతూంటే చూడలేకుండా ఉన్నవాణ్ణి అవడంవల్లా, నీ కుటుంబ విషయాల్లో కూడా జోక్యం కల్గించుకుంటున్నాను. ఏమీ అనుకోవద్దు. రాధిక నా చెల్లెల్లాంటిది. చెల్లెలి జీవితం యిలా ఉంటూంటె ఏ అన్న మాత్రం చూస్తూ ఊరుకోగలడు?

పిక్నిక్‌నుంచి తిరిగి వచ్చేసరికి ఈ వారం "ప్రగతి" వచ్చింది. యాదాలాపంగా తెరచి ఒక కథ చదివాను. అందులో ఉండేదాన్ని చదివాక నీ దగ్గరికి రాకుండా ఉండలేకపోయాను. అందులో మాధవి జీవితంలా, రాధిక జీవితమూ చేసి, రఘులా అయిపోకు. జీవితమంటే ఆటలాడుకునే బంతి కాదు. ఒకసారి దాన్ని నిర్లక్ష్యం చేశామంటే మళ్ళీ విస్నునువ్వు సంస్కరించుకునే అవకాశం రాక పోవచ్చు. తరువాతబాధపడి ప్రయోజనంఉండదు. అందులో 'వికసించని జీవితాలు' అనేకథ చదువు. నీకే తెలుస్తుంది.

మా శ్రీమతి నాకోసం ఎదురు చూస్తూంటుంది. లేటయితే ఆవిడకి కోపం వస్తుంది. మా సంసారం లాగే నీ సంసారం కళకళ్ళాడుతూ ఉండాలంటే అది నీ చేతుల్లో ఉంది. ఇదిగో "ప్రగతి" "వస్తా నంటూ, ఎలావచ్చాడో అలానే తిరిగివెళ్ళిపోయాడు.

"ఏమిటి వీడి ప్రవర్తన? వీణ్ణింతగా ఆకర్షిం చిన ఆ కథేమిటి?" అనుకొంటూ 'ప్రగతి' ని అందుకున్నాడు రాజశేఖరం మళ్ళీ కుర్చీలో జారగిల బడుతూ.

* * *

మధూ,

నా మనస్సులోని విషయాలన్నీ బయటపెట్టాలను కొని ఈ ఉత్తరం మొదలుపెడుతున్నాను. అలా చెయ్యడంలో ఎంతవరకూ నేను సాఫల్యం పొందా ననేది యీ ఉత్తరం చదివిన తర్వాత నీ ప్రవర్తన మీద ఆధారపడి ఉంటుంది.

నా కథ నీకు చెప్పాలని నేను ఎన్నోసార్లు తీవ్ర ప్రయత్నం చేశాను మధూ. కానీ, సఫలీకృతుణ్ణి కాలేకపోయాను. మాటలతో వ్యక్తంచేయలేని వాన్నింటిని వ్రాతద్వారా చెప్పొచ్చు నంటారు. మొదటిమార్గంలో తగినఫలితం పొందలేకపోయినా రెండవ మార్గంద్వారా నయినా విజయం పొంద గల్గితే .. అంతేచాలు.

పెళ్ళయ్యేముందు నువ్వెన్నో కలలు కనుంటావు కన్యగా. అది సహజమే. కాని ఆ కలల్లో ఎన్ని నీ విషయంలో నిజమయ్యాయి. భర్త దగ్గర్నుంచి కోరుకొన్న ఆదరణ పొందలేక పోయావు. అంతే కాదు. పెళ్ళయిన ఆర్నెల్లలో నీ భర్త నీదగ్గర్నుంచీ దూరంగా వెళ్ళిపోయాడంటే. నువ్వెంత బాధపడు తావో నేనూ ఆలోచించాను. కానీ ఈ ఉత్తరం చదివి ముగించాక నీ హృదయంలో ఏ మూల యినా నేనంటే సానుభూతి ఏర్పడితే నే నదృష్ట వంతుణ్ణే.

చిన్నప్పట్నుంచీ మాయింట్లో వాళ్ళందర్లో భిన్నమైన ప్రకృతి గలవాణ్ణి నేను. పుట్టేటప్పుడే మా అమ్మగారికి ఆపరేషన్ చెయ్యాలన్నారట. పుడుతూనే అమ్మని పొట్టనబెట్టుకున్నానని అంటారు

బిచ్చగాడు : పేదవాణ్ణి బాబయ్యా -

ఆసామి: అందరూ అలాగే అంటారులే పో -

బి : ధనవంతుణ్ణి బాబయ్యా -

ఆ : నేను నమ్మనులే పోవయ్యా -

ఎన్నదోవిధంగా చూసేవారు. మాత్ర వేషంతో ఏమిటో ఎరక్కుండా పెరిగాన్నేను. పెరిగేకొద్దీ నా అభిరుచులుకూడా భిన్నంగానే ఉండేవి.

అవి నేను బి. ఎ. మొదటి సంవత్సరం చదివే రోజులు. ఎన్నో వక్తృత్వపు పోటీలలో పాల్గొంటూ ఉండేవాణ్ణి నేను. ఒకసారి విశ్వవిద్యాలయంవారు నిర్వహించిన తెలుగు వక్తృత్వపు పోటీకి నేను వెళ్ళటం జరిగింది. విశ్వవిద్యాలయంవారు నిర్వ హించిన పోటీకావడంవల్ల చాలామందీ పాల్గొన డానికి వచ్చారు. ఒక్కొక్కరి ఉపన్యాసం ముగిం చిన తరువాత 'ఎవరికి ప్రైజ్ వస్తుందా' అని అందరూ ఉత్సుకతతో ఎదురుచూస్తుంటే న్యాయ నిర్ణేతలలో ఒకరు లేచి మొదటి బహుమతి ఒక ఎమ్. ఏ విద్యార్థికి, రెండవ బహుమతి నాకు, మూడవ బహుమతి 'లనూరాధ' అనే ఒకమ్మా యికి వచ్చాయని చెప్పారు. ప్రతి సంవత్సరం విశ్వవిద్యాలయంలో మొదటి రెండు బహుమతుల్ యిస్తారు. ఈ సంవత్సరం మూడెందుకిచ్చారా అని మేం ఆశ్చర్యపోతూంటే దాన్ని గమనించిన ఆయనే మళ్ళీ 'ప్రతి సంవత్సరం రెండు బహు మతులే యిస్తూ ఉన్నా, ఒక బహుమతి తప్పకుండా లేడీసుకివ్వాలి. ఈ సంవత్సరం అమ్మాయిలు బాగా మాట్లాడ్డంవల్ల రెండు బహుమతులూ వారికి యివ్వక తప్పలేదు. కాబట్టి మూడో ప్రైజ్ ఏర్పా రచాం" అన్నారు. మాలో ఉన్న ఆశ్చర్యానికి జవాబుగా ఆయన ఆ కారణం చెప్పడం ఉత్త మమే. కానీ ఆయన చూస్తున్నారో లేదో తెలుగు విశ్వవిద్యాలయాధికారి చేరారు. "మన విశ్వ విద్యాలయాలంటే ఒక వేదం అలవాటేమ టంటే వచ్చిన విద్యార్థినుల్లో ఒకరికి తప్ప కుండా ప్రైజ్ యివ్వాలనడం. అంటే వాళ్ళెంత తక్కువ మాట్లాడినా వాళ్ళకి బహుమతి యివ్వా ల్సిందేనన్నమాట. ఈ రోజు చూడండి. విద్యార్థు లంతా ఎంతో బాగా మాట్లాడారు. విద్యార్థినులకన్నా మాట్లాడితే ఒకేమాస్తే ఏడుగురు విద్యార్థుల కన్నాతే ఎనిమిదో విద్యార్థిని కన్పిస్తోంది. అమ్మా యికి ప్రైజ్ యివ్వాలికాబట్టి బాగా చెప్పలేకపోయినా వాళ్ళలో మొదట వచ్చిన అనూరాధకి ప్రైజ్ యిచ్చాం" అన్నారు.

ఆ అమ్మాయి ఎంత పిలుపుకుందో ఆలోచించ కుండా మొఖంమీదే అనేసిన ఆయన పెద్దరికం ఎలాంటిదా అనుకొంటూ నేను ఆ అమ్మాయి వైపు చూశాను. ఇంకోంచెం ఉంటే కళ్ళనీళ్ళు ప్రవహించేవే నీళ్ళు నిండుకున్న కళ్ళతో ఏడుపు నిగ్రహించుకొంటూ పెదిమలు బిగబట్టి నిల్చుంటుంది ఆ అమ్మాయి. ప్రైజ్ విస్ట్రిబ్యూసన్ పిలుపు రాగానే మొదటి ప్రైజ్ వచ్చినతను, నేనూ వెళ్ళాం స్టేజీ మీదకి. కానీ ఆ అమ్మాయి రాలేదు. రాకపోవ డమే మంచిదయింది. లేకపోతే అందరి చూపుల్నీ తప్పించి అక్కడ నిలవగలిగుండేదే కాదేమో! అందరం లేస్తూండగానే గబుక్కుని పరిగెత్తి పాలిపోయిన ముఖంతో వెళ్ళి కార్లో కూచుంది. డ్రైవర్ ఎక్కాడో లేదో కారు బయటికి [illegible] పోయింది.

ఈ సంఘటన నా మనస్సులో హత్తుకు పోయింది బాగా! అప్పట్నుంచీ నా ఆలోచనల్లో స్త్రీలకంటూ ఒక స్థానం ఏర్పడింది. సభలంటే కాలం గడిపే నేను నాకు తెలీకుండానే స్త్రీలగురించి ఎక్కువ ఆలోచించడం మొదలెట్టాను.

నేను నీకు విజయ్ అనే స్నేహితుడ్ని గురించి ఎక్కువగా చెప్పేవాణ్ణి జ్ఞాపకం ఉందికదూ! బి.యు సి.లో నా స్నేహితుడైన వాడు. నాదేవితంలో ఇంతవరకూ నా ఆప్తమిత్రుడిగా నిల్చిపోయాడు. ఎన్నో విషయాల్లో మేం ఏకీభవించినా ఒక విష యంలో మాత్రం భిన్నంగా ఉండేవాళ్ళం. సంఘాన్ని లెక్కచెయ్యడు వాడు. "సంఘం పట్టు దలకి నిలిచింది ఉండను. నా యిష్టప్రకారం నడుచుకుంటా" అనేవాడు. "యీ సంప్రదాయంలో ఎన్నగుణముంట్నా మనమైనే సంఘ ప్రభావం అన్నుకుండా ఉంటుంది. మనకి దాంతో అవసరం ఉంది అనే వాణ్ణి నేను ముఖ్యంగా ఎదుట ఎవరైనా కన్పిస్తే వాళ్ళనిగురించి వ్యాఖ్యానించడం వాడికి అల వాటు. ఎవరైనా స్త్రీ కన్పిస్తే ఆమె అందంగా ఉందనో లేక ఒళ్ళుబాగ ఉందమనో చెల్లలనో వ్యాఖ్యా నించేవాడు. కాని నాకది యిష్టం ఉండేదికాదు. ఎదుటివారు ఏమనుకుంటారో అని ఆలోచించి మాటాడేవాణ్ణి. అందుకనే ఈ విషయం నీతో ముఖాముఖి మాట్లాడాలని ఎంతో ప్రయత్నించినా

మాట్లాడలేకపోయాను.

నేను మొదటినుంచీ సౌందర్యా రాధకుణ్ణి. ఏ అందమైన వస్తువుకన్పించినా నాలో నేను ఆ సౌందర్యానికి ముగ్ధున్నయేవాణ్ణి. కానీ ఎప్పుడూ దాన్ని వెలువరించే వాణ్ణికాదు. కన్పించిన స్త్రీల సౌందర్యాన్నంతట్నీ మేళవించి నే నొక సౌందర్య దేవతను— ఊహాసుందరిని ఏర్పరచుకున్నాను. ఒక్కొక్క స్త్రీలో కన్పించిన సుగుణాలన్నీ నేను నా ఊహాసుందరికి ఆపాదించాను. అందులో నేను నవలలూ, కథలూ ఎక్కువచదివే వాణ్నేమో నా ఆలోచనల కంతులేదు. నా కలలన్నీ ఫలిస్తాయో, ఫలించవో ఏమీ ఆలోచించే వాణ్ణిగాదు. నాకంటూ జీవితంలో ఒకభార్యా-యిల్లూ- సంసారం అంటూ ఏర్పడితే, అందరిలాగే నేనూ గృహ జీవితం సాగించాల్సివస్తే—నా జీవితం ఏ పంథాలో నడవాలో, నా భార్య ఎటువంటిది రావాలో, ఎంతటి సుగుణరాసిగాను, నిర్మల హృదయినిగానూ, నిష్కపటప్రవర్తన గలదిగానూ ఉండాలో, ఎంతటి సౌందర్యమూర్తి అవాలో—ఎన్నో ఆలోచనలు, ఎన్నో కలలూ, ఎన్నో ఊహాలూ ఒక్కమాటు నా డైరీ పేజీలు తిరగేశానంటే ఆ రోజులు కళ్ళకి కట్టినట్లు కన్పిస్తున్నాయి,

కానీ మధూ నీతో వివాహం నా జీవితంలో ఎదురుచూడని సంఘటనే అయింది,

నేను చిన్న వయసులో ఉండేటప్పుడు మేం చాలా బీద స్థితిలో ఉండేవాళ్ళం. అప్పుడు మీ నాన్నగారు మా నాన్నగారికి ఒక చిన్న కంపెనీ పెట్టడాన్కి సహాయం చేశారట. తరువాత మా నాన్నగారు దాంతోనే స్థిరపడ్డారు. మీ నాన్నగారు మాకు దూరంగా వెళ్ళిపోయినా మేం ఆయన్ని మరవలేదు.

నేను యమ్. ఏ. పూర్తి చేశాను. మా నాన్నగారు నాకు పెళ్ళి సంబంధాలు చూడ్డం ప్రారంభించారు. మధూ, అన్ని ఆశయాలతో, కలలతో ఉన్న నేను ఎవర్నీ ప్రేమించలేదంటే నమ్మగలవా! ప్రేమించి పెళ్ళి చేసుకోవడంలోతప్పులేకపోవచ్చు. కాని నా జీవితంలో అప్పటివరకూ ఏ స్త్రీ ప్రవేశించలేదు. కాబట్టి నేను నా వివాహ విషయం మా నాన్నగారికే వదిలేశాను. ఎప్పటికీ నాకు నచ్చని కన్యనిచ్చి మా నాన్నగారు వివాహం చెయ్యరని నాకు బాగా తెల్సు.

ఆ సమయంలో మీ నాన్నగారి దగ్గర్నుంచీ మాకో ఉత్తరం వచ్చింది. నిన్ను మా యింటి కోడలిగా చేసుకోవాలనీ, పెళ్ళి చూపులకు రమ్మనీను. ఆ ఉత్తరం చూడగానే మా నాన్నగారు పొంగిపోయారు. వెంటనే నేన్నిన్నువివాహం చేసుకోవాలని నిశ్చయించారు.

అందరి మాటల్లోనూ నీ పేరు మాధవి అని తెల్సిందినాకు. నా కిష్టమైన పేరుకల్గిన నీవు అన్నీ నాకిష్టమైనసుగుణాలతోనూ,సౌందర్యంతోనూ నిండి ఉంటావనుకొన్నాను. అసలు నీ రూపం గురించి మా యింట్లో ఎవరికీ తెలీదు.

రెండవరోజు పెళ్ళిచూపులకి మీ ఊరికి బయలు దేరాలనుకొన్నాం. మా నాన్నగారి పరువూ ప్రతిష్టా, ఆయనకు మీ నాన్నగారితో గల స్నేహం, మీరు మాకు చేసిన సహాయం, వీటన్నిటినీ విస్మరించి మా నాన్నగార్ని ఆయనఎడల కృతఘ్నుడిగా చేయాలన్న ఊహకూడా నాకు రాలేదు. నాని పెళ్ళిచూపులకి నేను బయలుదేరే రోజునే నా ముఖ్య స్నేహితుడొకడైన సారథి చనిపోయినట్లు ఉత్తరం వచ్చింది. వాడి కుటుంబాన్ని గురించి నేనాలోచించలేక పోయాను. అతడికప్పుడే ఒక కూతురు గూడా ఉంది. ఆ కుటుంబం యిక గురవబోయే అగచాట్లను తల్చుకుంటేనే నా హృదయం తరుక్కు పోయేది. అటువంటి దుఃఖ సముద్రంలో ఉన్న నేను నిన్ను చూడటాన్కి వచ్చాను. నా పరిస్థితి అపుడు ఎలా ఉండి ఉంటుందో నువ్వే ఆలోచించు.

అటువంటి మతి స్థిమితంలేని పరిస్థితుల్లో మీ యింటికి వచ్చిన నేను, వరండాలో నిల్చునుండే మీ నాన్నగారు మా నాన్నతో అంటున్నారు.

"నేను త్తరం వ్రాయగానే ఏమీ అనుకోకుండా వెంటనే బయల్దేరి వచ్చారు. నిజంగా మీయింటి కోడలవుతే మా అమ్మాయి అదృష్టవంతురాలు."

"మీరు చేసిన సహాయానికి మీ ఋణం ఎలా తీర్చుకోవాలో నాకు తెలీదు. కానీ నేను మన స్ఫూర్తిగానే తరలివచ్చాను. ఇక మీ అమ్మాయి మాయింటి కోడలే! యీ పెళ్ళిచూపులన్నీ లాంఛన ప్రాయాలే!"

ఇక నేనేమనుకున్నా ఏంచెయ్యగలను? ఇంక కష్టపడి, చెమటోడ్చి సంపాదించి. ఒక్కొక్క రక్తపుబొట్టు కుటుంబ శ్రేయస్సుకే వెచ్చించిన మా నాన్నగారి మాటను జవదాటాలన్న ఊహ కూడా నాకురాలేదు. నా మనస్సులో అసలు ఒక స్త్రీ అంటూకూడా లేదు. ఈ కారణాలన్నిటి వల్లా అలంకరణల్లో మునిగిఉన్న నీ రూపును గుర్తించకుండా నిర్లిప్తంగా ఉండిపోయాను.

యథాప్రకారంగా తర్వాత పెళ్ళి ఏర్పాట్లన్నీ జరిగిపోయాయి. పెళ్ళి పందిట్లో మొదటిసారిగా నిన్ను, నీ సౌందర్యాన్ని పరీక్షగా చూశాను. అప్పుడే తెల్సింది నా ఆశలన్నీ అడియాసలయాయని. అదీ కారణం తర్వాత నీతో నేను ముభావంగా ఉండటాన్కి.

మొదటిరోజు రాత్రి...ఎన్నో కలలతో ఆశలతో నువు సిగ్గుతో శోభనం గదిలోకి ప్రవేశించావు. నేనూ ఆ ఘడియకోసం ఎంతో కాలం వేచి చూచాను. కానీ ఎదురయిన ఆ క్షణం యిద్దరికీ సౌఖ్యాన్ని ప్రసాదించలేదు. నన్ను నేను ఎంత సరిపెట్టుకుందామనిచూచినా నీలో లేని అందాన్ని చూడటం నాకు సాధ్యపడలేదు. నా దగ్గర సర్వ సౌఖ్యాలూ అనుభవించుదామని వచ్చిన నీకు ఆశాభంగమే అయింది. కాని ఏం చెయ్యను? నన్ను నేను మభ్యపెట్టుకోలేకపోయాను.

తరువాత నాకుద్యోగం దొరకగానే మనం వేరే కాపురం పెట్టాం. రోజులు గడిచేకొద్దీ నీ సుగుణాలన్నీ మెరుగు పెడితే బంగారు కాంతి బయటపడేలా బయల్పడసాగాయి. నీవంటి సుగుణాల రాసిని పొందడం నా అదృష్టమే. కానీ మధూ, మనస్సుకు ఎంత ఆహ్లాదం కల్గించినా బాహ్యంగా కూడా మనిషిని ఆనందింపజేసినదాన్నే అతడు ప్రేమిస్తాడు. అది సహజం కూడా!

సాయంత్రం ఆఫీసునించి రాగానే, నాకోసం నిరీక్షిస్తున్న నీవు. ఎంతో ప్రేమతో, ఆప్యాయంగా కాఫీ తీసుకుని వస్తావు అదే క్షణంలో నిన్ను దగ్గరగా లాక్కొని గాఢంగా కౌగిలించుకోవాలని పిస్తుంది నాకు. ఆప్యాయంగా వండి సరసన కూర్చొని మాతృప్రేమంటే ఏమిటో ఎరుగని నాకు అంతని మించిన ప్రేమతో అభిమానంతో నువ్వు అన్నం తిన్పిస్తూంటె నాకే తెలెని ఆనందానికి లోనయ్యేవాణ్ణి. అదే సమయంలో నీతో సరసాలాడుతూ, హాస్యోక్తులతో నా ప్రక్కనే కూచుని నిన్ను భోంచెయ్య మనాలన్పించేది. కాని నీ ముఖంలోకి తలెత్తి చూడగానే నా ఆలోచనలన్నీ మారిపోయేవి. నేనెంతో ఊహించుకొని ఏర్పడుచుకొన్న సౌందర్య ఖని అయిన నా ఊహాసుందరి నీ ప్రక్కనే నిల్చుని నన్ను వెక్కిరిస్తున్నట్లని పించేది. నే నసమర్థుణ్ణయిపోయేవాణ్ణి.

దాంట్లో నీ తప్పేమీ లేదు మధూ. ఏ వీసమైనా లేదు. అంతా నా పొరపాటే! దానికి కారణం గూడా బలమైనదే. ఇన్నేళ్ళూ ఎన్నో ఊహాలతో జీవించిన నేను ఆ సౌందర్యం అదృశ్యమైపోగానే నీ సుగుణాలని మాత్రం ఒక రూపంగా ఊహించుకోలేకపోయాను. నేను కోరుకున్న సౌశీల్యం సౌహార్ద్రం ఆప్యాయత, అనురాగం అన్నీ నీలో రంగరించి ఉన్నాయ్. కాని నిరంతరం ఎదురుగా కన్పించే నీ రూపును మర్చిపోయి, నీ అంతరంగాన్నీ, బాహ్యసౌందర్యంకంటె వెయ్యిరెట్లాధికమయిన హృదయ సౌందర్యాన్ని కాంచలేకపోయాను. ఇంకా నీ దగ్గరే ఉంటే నీమీద నాకు అసహ్యభావంకూడా ఏర్పడవచ్చునన్న భయం నాకు కలిగింది. అందుకే నేను నీ నుండి దూరంగా వచ్చేశాను. కానీ యిది ఎన్నో రోజులో సాగదు.

మొదటినుంచి నాది అసాధారణ ఊహాలేమో నని అప్పుడప్పుడనిపించేది. భగవంతుడు సౌందర్యం తప్ప, నేను కోరిన గుణాలన్నీ రూపొందించి నిన్ను సృష్టించాడు. నీలో సౌందర్యం అసలు లేదని, నిన్ను వివాహం చేసుకోవడంవల్ల నాకీ బాధ కల్గుతోందని నేననుకోవడంలేదు. ఆ ఊహాలోకంలోంచి హఠాత్తుగా బయటపడి యీ పచ్చి నిజాన్ని గ్రహించలేక పోతున్నానంతే!

కానీ మధూ! మొదటినుంచీ నా భవిష్యత్తుపై నాకు నమ్మకం ఉంది. తప్పకుండా నా జీవితం ప్రకాశించే రోజులు రాకపోవు. చంద్రుణ్ణి మేఘాలు కప్పేసినా కాసేపు మాత్రమే. గాలివీచి మేఘాలు చెదిరిపోతే చంద్రుడు బయట పడకపోడు. నా జీవితంలో వెన్నెల ప్రకాశించకా పోదు. కాని కాలం కలిసిరావాలంతే!

స్వాతివానకై ఎదురుచూసే ముత్యపుచిప్పలో ఎప్పటికైనా వానచినుకు పడే తీరుతుంది. భావిలో, మన జీవితాల్లోనూ అమృతపుచుక్క పడకపోదు. ఆ సమయంకోసం, మన జీవితాలు వికసించే ఆ మధురక్షణంకోసం నేనూ నిరీక్షిస్తున్నాను.

మధూ, నువ్వుకూడా, నా కోసం, ఎన్నో కలలతో జీవించి, ఉండేదాంతో సంతృప్తిపడి జీవితాన్ని సుఖమయం చేసుకోవాలనుకొంటున్న ఈ అభాగ్యుడుకోసం, కొన్నాళ్ళు నిరీక్షించగలవా?